మృతుడు మెరుగు రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 171 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 18 జూన్ 2025




## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

- యోగా సందేశంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా, మిగతావి 2లో




## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

☛పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు☛చిత కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు ☛డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం☛భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం☛సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు

**జయశంకర్ భూపాలపల్లి,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు.ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మిగతావి 2లో

## ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్



**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న లేదా ప్రయాణిస్తున్న తెలంగాణ వాసులు, విద్యార్థులకు సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రెండు దేశాల భారత రాయబార కార్యాలయాల నుంచి అందిన తాజా వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తెలంగాణకు చెందిన ఎవరూ ప్రభావితమైనట్టు సమాచారం లేదు. అయినప్పటికీ, భవిష్యత్ పరిణామాల దృష్ట్యా ముందు జాగ్రత్తగా మిగతావి 2లో




## మూడెకరాల రైతులకు తొలుత రైతు భరోసా

- 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

☛నేడు ఎంపిలతో ప్రభుత్వం సమావేశం ☛మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి మిగతావి 2లో

## ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

- సాంకేతిక కారణాలతో రద్దు చేసినట్లు వెల్లడి




**న్యూఢిల్లీ, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా దుర్ఘటన తర్వాత, మంగళవారం ఏకంగా 7 విమానాలను రద్దు చేశారు. రద్దు చేసిన విమానాల్లో 6 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైన్ విమానాలు ఉన్నాయి. ఇటీవల, అహ్మదాబాద్ లో ప్రమాదానికి గురైంది ఈ రకం విమానమే. ముందుగా, సాంకేతిక లోపాల కారణంగా అహ్మదాబాద్ - లండన్, ఢిల్లీ-పారిస్ విమానాలను మంగళవారం రద్దు చేశారు. దీని తర్వాత, లండన్-అమృత్‌సర్, మిగతావి 2లో

## బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

☛వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్☛బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి☛ఈ వ్యవహారంలో కెటిఆర్ సిగ్గుతో తలదించుకోవాలి☛జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మహేశ్ కుమార్



**హైదరాబాద్, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబెట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరులమని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని మిగతావి 2లో



## ఒకేరోజు 600 మంది ఫోన్ల ట్యాప్

☛నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
☛జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు☛మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

**హైదరాబాద్,జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు మిగతావి 2లో

## 42-శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

- అంతవరకు విశ్రమించేది లేదు
- రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత




## తానెప్పడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా...

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన



## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు.

## ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్

(మొదటి పేజీ తరువాయి)

హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, ఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో, ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదిస్తూ అవసరమైతే తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. సహాయం అవసరమైన వారు ఫోన్ : వందన,పి.ఎస్, రెసిడెంట్ కమిషనర్ 9871999044, జి.రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ 9643723157, జావేద్ హుస్సేన్, లైజన్ ఆఫీసర్ 9910014749, సిహెచ్.చక్రవర్తి, పౌర సంబంధాల అధికారి 9949351270 నెంబర్లను సంప్రదించవచ్చున్నారు.

## మూడెకరాల రైతులకు తొలుత రైతు భరోసా

### - 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల



**ఖమ్మం,జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్టాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళు ్ళ ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.

## బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ది పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

- అంతవరకు విశ్రమించేది లేదు
- రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

**మెదక్,జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్ధంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వ కుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యట నకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

## ఒకేరోజు 600 మంది ఫోన్ల ట్యాప్

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్‌డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

## ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూర్-లండన్ విమానాలు కూడా రద్దయ్యాయి. మా ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము మరియు వీలైనంత త్వరగా వారిని వారి గమ్యస్థానానికి చేర్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాము. మేము హోటల్ వసతిని అందిస్తున్నాము. ప్రయాణీకులు రద్దు చేసుకుంటే ఉచిత రీషెడ్యూలింగ్‌పై పూర్తి వాపసులను కూడా అందిస్తున్నాము' అని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. గత వారం అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో 242 మందిలో ఒకరు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. విమానం డాక్టర్స్ హాస్టల్‌పై కుప్పకూలడంతో నేలపై చుట్టుపక్కల ఉన్న 33 మంది వరకు మరణించారు.

## తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా...

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన

**హైదరాబాద్,జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరుద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ది లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించడానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన, నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యతకు, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ నిజమైన లక్ష్యాన్ని మనం మరచిపోకూడదని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని అన్నారు. వ్యక్తిగత విభేదాలను విడిచిపెట్టి, ఐక్యంగా పని చేద్దామని రాజాసింగ్ కోరారు.



# జూన్ నుండి దోమల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి
- మామిళ్ళగూడెం యుపిహెచ్సిని ఆకస్మికంగా తనిఖీచేసిన డిఎంహెచ్వో





**ఖమ్మం, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** వర్షాకాలం నేపథ్యంలో జూన్ నెల నుండి దోమల వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. మంగళవారం మామిళ్ళగూడెంలోని యుపిహెచ్సి ని ఆమె ఆకస్మికంగా తనిఖీచేశారు. సిబ్బంది హాజరు పట్టికను, ఆరోగ్య కార్యక్రమాలను అమలుచేసే రికార్డులను, ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ సిబ్బంది డ్యూటీ చార్ట్, ల్యాబ్ టెక్నీషియన్ సేవలన్నింటినీ విస్తృత పరిశీలన చేశారు. అనంతరం యుపిహెచ్సి కి వచ్చిన పేషెంట్లతో మాట్లాడి అందుబాటులో ఉన్న వైద్యసేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ బి కళావతి బాయి మాట్లాడుతూ.. చిన్నారుల్లో డయేరియా నివారణకు జూన్ 16 నుండి ప్రారంభమైన స్టాప్ డయేరియా కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జూన్ నుండి నవంబర్ వరకు మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్‌గునియా వంటి దోమల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రై డే కార్యక్రమాన్ని ప్రతి మంగళ, శుక్రవారాలలో నిర్వహించాలని, ఫాగింగ్, లార్వా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. జ్వరం, వాంతులు, విరేచనాల వంటి సమస్యలు వస్తే తక్షణమే వైద్య సేవలు పొందాలని సూచించారు. ఆశలు, ఏఎన్ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, డాక్టర్లను పారా మెడికల్ సిబ్బంది విధులు పర్యవేక్షించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్‌సి వైద్య అధికారి డాక్టర్ కృష్ణ చైతన్య, యుపిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక వివక్షతకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి సర్కార్

- రెడ్డి క్రీడాకారిణి కోటి రూపాయల నజరానా.
- చాకలి క్రీడాకారిణి అవమానాల నజరానా.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల దక్షిణ కొరియాలో జరిగిన ఆసియా అథ్లెటిక్ చాంపియన్ షిప్ లో భారత్ తరుపున హెప్టాత్లాన్ పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చిన క్రీడాకారిణి,బిసి చాకలి బిడ్డ అగసర నందిని మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం వివక్షతను చూపుతుందని ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.అండర్ - 19 టీ - 20 ప్రపంచ కప్ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణి త్రిష ని పిలిపించుకొని ఘనంగా సన్మానించి రూ.కోటి రూపాయల నజరానా ప్రకటించిన రేవంత్ రెడ్డి,ఆసియా అథ్లెటిక్ చాంపియన్ షిప్ లో భారత్ తరుపున హెప్టాత్లాన్ పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించిన నందినిని కనీసం గుర్తించలేదు,ఇద్దరు తెలంగాణ బిడ్డలే.ఇద్దరు దేశానికి, రాష్ట్రానికి పేరు తెచ్చిన వాళ్ళే.ఒకరి మీద మమకారం ఎందుకు...?మరొకరి మీద వికారం ఎందుకు ..?రెడ్డి అయితేనే గుర్తించి గౌరవిస్తారా...?చాకలి అయితే గుర్తించి గౌరవించరా...?ప్రజాస్వామిక వ్యవస్థలో కులతత్వం పాటించడమే పాలకుల నైజమా? అంటూ ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి సర్కార్ ను దుయ్యబట్టారు.రేవంత్ రెడ్డి సర్కార్ తక్షణమే స్పందించాలి.త్రిషకు ఇచ్చినట్లుగానే నందినికి కూడా కోటి రూపాయల నజరానా ఇవ్వాలి.త్రిషను సన్మానించినట్లుగానే నందినిని కూడా సన్మానించాలి.త్రిషను గౌరవించినట్లుగానే నందినిని కూడా గౌరవించాలి.రేవంత్ రెడ్డి ప్రభుత్వం సామాజిక విలువలని పాటించాలనిఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కోరుతున్నారు.వివక్షత ఏ రూపంలో ఉన్న తొలగిపోవాలి అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం హనుమకొండ హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు స్లాబ్ నిర్మాణాలు, రూఫ్ లెవెల్, బేస్మెంట్ లెవెల్ వరకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులను ఏ విధంగా చేయిస్తున్నారని, మేస్త్రీలు ఇంటి నిర్మాణానికి ఎంత తీసుకుంటున్నారు, నిర్మాణ పనులను ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఫోటో క్యాప్చర్ చేస్తున్నారా అని లబ్ధిదారులు స్వరూప, రజిత, నిర్మల, అరుణ, సమ్మక్క, మంజుల, సులోచన, రాజేశ్వరిలను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా బిల్లులు అందుతాయని, కాబట్టి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి రవీందర్, డీఈ సిద్ధార్థ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ రహీం పాషా, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## గ్లాండ్ ఫార్మా పరిశ్రమ విద్యా రంగానికి

# సిఎస్ఆర్ నిధుల కేటాయింపు

- అతి త్వరలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల అదనపు తరగతి గదుల ప్రారంభం
- ఏడు కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో అభివృద్ధి పనులు..
- శాశ్వత ప్రాతిపదికన పాలిటెక్నిక్ కళాశాల శాశ్వత భవనం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దడంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల భవనంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయ్యాయని, వాటిని అతి త్వరలో ప్రారంభించనున్నట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పటాన్చెరు కు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన తోషిబా కంపెనీ సహకారంతో 14 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో భవనం నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేశామని ఆయన తెలిపారు. పట్టణంలోని జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించాలన్న లక్ష్యంతో గత సంవత్సరం గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ప్రతి తరగతి గదికి ఫర్నిచర్ అందించనున్నట్లు తెలిపారు. అతి త్వరలో వీటిని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.ఇటీవల మంజూరైన పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని కొన్ని గదులను కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. తోషిబా పరిశ్రమ సహకారంతో 14 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూమిని సైతం కేటాయించడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోనూ కోటి రూపాయలతో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు మెరుగు రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట మండల పరిధి లోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన మెరుగు రాజేష్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత అధికారి కేఆర్ నాగరాజువారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏపీ రాజు, కాంగ్రెస్ నాయకులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పోశాల వెంకన్న గౌడ్, మహమ్మద్ చోటే, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్ మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్లలో దివ్యాంగులకు ర్యాంపుల సౌకర్యాల ఏర్పాటుకు వినతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివ్యాంగుల హక్కుల చట్టం (RPwD Act – 2016, వృద్ధుల సంక్షేమ చట్టం (MWPSC Act – 2007 ని జిల్లాలో కఠినంగా అమలు చేయాలని కోరుతూ, తెలంగాణ వెన్నెముక గాయ అధ్యక్షులు షఫీ, దివ్యాంగుల సంక్షేమ సంఘము వారు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ కి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ మెమో నెం 871/PROG.II(1)/2025, తేదీ 16-05-2025 ప్రకారం, అన్ని పోలీస్ స్టేషన్లు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందనీ ఆయన పేర్కొన్నారు. దీనివల్ల వారు ఎలాంటి ఆధారం సహాయమూ లేకుండా స్వతంత్రంగా పోలీస్ స్టేషన్‌లకు వచ్చే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈ నేపథ్యంలో దివ్యాంగుల సంఘ నాయకులు మూడు ముఖ్యమైన అంశాలను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ దృష్టికి తీసుకొచ్చారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వద్ద వీల్‌చైర్ వినియోగదారుల కోసం ర్యాంపు లు మరియు ఇతర ప్రవేశ సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలి విజ్ఞప్తి చేశారు.RPwDచట్టం, MWPSC చట్టంపై పోలీసు సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.పోలీసు స్టేషన్లలో దివ్యాంగులు మరియు వృద్ధుల హక్కులపై అవగాహన పోస్టర్లను ప్రదర్శించాలని ఎస్పీని వేడుకున్నారు.ప్రవేశానికి అవకాశం కల్పించడం అనేది దివ్యాంగులకు మానవ హక్కు మాత్రమే కాదు, న్యాయపరమైన హక్కు కూడా అని ప్రజా సేవా కేంద్రాలుగా నిలిచే పోలీస్ స్టేషన్లు అందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని దివ్యాంగుల నాయకులు విజ్ఞప్తి చేశారు. విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైతే, దివ్యాంగుల సంఘాలుగా తాము సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని దివ్యాంగుల సంఘం వారు వెల్లడించారు. జిల్లా ఎస్పీని కలిసిన దివ్యాంగుల బృందంలో దివ్యాంగ సంఘ నాయకులు రామ్ శెట్టి. అమిదిపురం మహేష్ కుమార్, శేగ్గరి వెంకటేషం,డి. పోచయ్య, డి.ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.







# 33/11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి బట్టి...

**రేగొండ,జూన్ 17(పీసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని చెన్నాపుర్ గ్రామంలో33/ 11 కెవి విద్యుత్ కేంద్రాన్ని ఈరోజు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా నూతన సబ్ స్టేషన్ ప్రారంభించారు. ఆయన వెంట మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఎంపీ కడియం కావ్య . జిల్లా అధికార యంత్రాంగం విద్యుత్ శాఖ అధికారులు ఎన్ ఐ టి యు సి నాయకులు కట్ల సదానందం . మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# పేదల కలలను నిజం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**చిట్యాల,జూన్17(పిసిడబ్ల్యూ న్యూస్):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామంలో 33/11కె వి సబ్ స్టేషన్ శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వరంగల్ ఎంపీ కడియం కావ్య భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సిఎండి వరుణ్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గార్లతో కలిసి శంకుస్థాపన చేశారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందు తీసుకెళు న్నారని అన్నారు. ప్రతి ఒక్క కార్యక్రమం పేదల కోసం, పేదల కలలను నిజం చేయడానికి చేస్తున్నట్లు తెలిపారు

# ఎనిమిది వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన పంచాయతీ కార్యదర్శి..

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**పట్లోళ్ల నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, బుధేరా గ్రామ పంచాయతీ, మునిపల్లి మండలం, సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకున్న ఘటన.వాటర్ సర్వీసింగ్ సెంటర్ షెడ్‌ను ఏర్పాటు చేయడానికి మరియు ఫిర్యాదుదారుడి ఓపెన్ ప్లాట్‌కు కొత్త ఇంటి నంబర్‌ను కేటాయించడానికి అనుమతి ఇచ్చినందుకు ఫిర్యాదుదారుడి నుండి రూ.లు ఎనిమిది వేల లంచం డిమాండ్ చేసి స్వీకరించినప్పుడు రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు.





# బోర్వెల్ లారీ కింద పడి మైనర్ బాలుడు మృతి

**- ఎస్ఐ తిరుపతి**

**బయ్యారం,జూన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని మిరియాల పెంట గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం రాత్రి బోర్వెల్ బండి కింద పడి మైనర్ బాలుడు హిడ్మా( 14) మృతి చెందాడు.ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మిరియాల పెంట గ్రామంలోని రైతు పొలములో బోర్వెల్ వేసి సోమవారం రాత్రి బోర్వెల్ లారీ కిందనే ఆదమరిచి పడుకోవడంతో లారీ డ్రైవర్ గమనించకుండా బోర్వెల్ సిబ్బందిగా పనిచేస్తున్న హిడ్మా పై నుండి బోర్వెల్ వాహనం వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని మామ చుక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు, శవాన్ని పోస్టుమార్టం తరలించినట్టు తెలిపారు.

# కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు..



**కరీంనగర్ టౌన్, జూన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు చేశారు, లంచం డబ్బులు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఏఈ శరత్, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్... వెహికల్ బిల్లు చెల్లింపు విషయంలో 8 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు నగదు సీజ్ చేసి ఇద్దరిని అరెస్టు చేశారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

**రాయికల్ జూన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమము అంగన్వాడి టీచర్ సుజాత నిర్వహించారు అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దివ్య జ్యోతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, కారోబార్ జలంధర్, ఆశా వర్కర్ సుమలత, ఆయమ్మ లక్ష్మి, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన రెవెన్యూ సదస్సులు

**మహా ముత్తారం, జూన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):**మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు విజయవంతంగా కొనసాగాయి, మండల తహసిల్దార్ దండు శ్రీనివాస్ తెలిపారు. మండలంలో 3-6-2025 నుండి 17-6-2025 వరకు మొత్తం 22 రెవెన్యూ గ్రామాల్లో, విజయవంతంగా రెవెన్యూ సదస్సులు జరిగినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించటం అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండలం మొత్తం 3309 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

# పలుగుల గ్రామ పంచాయతీ పరిధిలో భూభారతి సదస్సు

**మహాదేవపూర్, జూన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):**మంగళవారం మహాదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామపంచాయతీ పరిధిలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఆర్ ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భూ భారతి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది భార్గవి, బాల్ రెడ్డి, రఘు, శ్యామ్ సంపత్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దరఖాస్తు లు సమర్పించడం జరిగింది.



# సమ్మిలిత విద్యా దినోత్సవ కార్యక్రమం

**● ముఖ్య అతిధిగా ఎంఈవో లచ్చిరామ్**






**కురవి జూన్ 17(పీసిడబ్ల్యూ న్యూస్):** బడి బాటలో భాగంగా ఎంపీ యూపీఎస్ ఉప్పరగూడెం లో సమ్మిళిత విద్యా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అధితిగా సీరోలు మండల విద్యాశాఖ అధికారి లచ్చిరాం సందర్శించి ప్రత్యేకవసరాల విద్యార్థులకు అందించాల్సిన విద్యా ప్రమాణాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు,ఈ కార్యక్రమన్ని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ గుగులోత్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అరుణశ్రీ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం ఈవో లచ్చిరామ్ మాట్లాడుతూ సమ్మిలిత విద్యా భోధన లో భాగంగా ప్రత్యేక అవసరాల విద్యార్థులకు సామానంగా అందరివలె విద్యా భోధన చేస్తూ వారి అభ్యున్నతికి ప్రతీ టీచర్ సహకరించి,మంచి భవిష్యత్తు అందించాలని అదే మన ప్రభుత్వ లక్ష్యంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,జిల్లా విద్యా శాఖాధికారి డా. రవీందర్ రెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమం సీరోలు మండలంలో ప్రారంభించుకొని విద్యాభోధన ప్రారంభించామని తెలిపారు.

# ప్రైవేటు స్కూళ్ల ఆగడాలపై ఆమ్ ఆద్మీ పార్టీ మండల విద్యాధికారికి ఫిర్యాదు



**హుజురాబాద్,జూన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రైవేటు పాఠశాలలు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, నిబంధనలు పాటించడం లేదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు పాఠశాల ఫీజుల వివరాలను తప్పనిసరిగా బోర్డుపై ప్రదర్శించాలని ఆప్ నాయకులు డిమాండ్ చేశారు.ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు మైఖేల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, అనేక ప్రైవేటు పాఠశాలలకు క్రీడా మైదానాలు లేకపోయినా, వాటిని ఉన్నట్లుగా చూపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఈ అక్రమ వసూళ్లను పట్టించు కోవడం లేదని, దీనిపై తక్షణ మే విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆప్ నాయకులు మైఖేల్ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు బీజేపీ నాయకు లు జంపాల రాజు కూడా పాల్గొన్నారు. ప్రైవేటు పాఠశా లల ఆగడాలపై చర్యలు తీసు కోవాలని వారు అధికారులను కోరారు.

# కేరళ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ డిమాండ్



**హుజురాబాద్,జూన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):**జమ్మికుంట పట్టణంలోని కేరళ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, సెక్షన్ 420 కింద కేసు పెట్టాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ (ఏఐఎఫ్‌డీఎస్) ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు బత్తుల విష్ణు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మండల విద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు.జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని రామ అఖిల కమర్షియల్ కాంప్లెక్స్ బిల్డింగ్, నంబర్లు 2-9-2/1, 2-9-2/2, 2-9-2/3లో కేరళ స్కూల్ నడుస్తోందని ఏఐఎఫ్‌డీఎస్ నాయకులు తెలిపారు. ఈ భవనంలో ఎల్ఐసి కార్యాలయం, మెడికల్ షాపులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. కేరళ స్కూల్ యాజమాన్యం కనీస నిబంధనలను కూడా పట్టించుకోవడం లేదని, అరకొర సౌకర్యాలతోనే పాఠశాలను నిర్వహిస్తోందని వారు ఆరోపించారు.విద్యార్థుల నుంచి పుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫామ్స్ పేరుతో తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని గడ్డం శ్రీకాంత్ అన్నారు. అంతేకాకుండా, కేరళ స్కూల్‌లో కనీసం అగ్నిమాపక భద్రతా (ఫైర్ సేఫ్టీ) ఏర్పాట్లు కూడా లేవని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రతను పణంగా పెట్టి పాఠశాలను నడపడం దారుణమని, దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌డీఎస్ నాయకులు కోరారు.

# బయ్యారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకెన్



**బయ్యారం, జూన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం పోలీస్ స్టేషన్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకెన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు.ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు.నిత్యం ఇసుక అక్రమ తౌలకాలను అరికట్టాలని,గంజాయి అక్రమ రవాణా,యువకులు గంజాయి బారిన పడకుండా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని,అదేవిదంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలని,బాలికలకు, యువతులకు,మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు,సీఐ రవి కుమార్,ఎస్ఐ తిరుపతి,ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బయ్యారం జూనియర్ కళాశాల అడ్మిషన్స్ ప్రారంభం

**● కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయం ● కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు**



**బయ్యారం, జూన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ కోసం ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో క్యాంపెనింగ్ నిర్వహించారు.ఈ క్యాంపెనింగ్ కొరకు అధ్యాపకుల బృందం చర్లపల్లి,ఇర్సులాపురం, కట్టు గూడెం గ్రామలలో ఈ మధ్య టెన్త్ క్లాస్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులకు, మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరమని మోటివేషన్ చేశారు.ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న బాలురకు, బాలికలకు ఉచిత వసతి, భోజన సదుపాయలు ప్రభుత్వం పిఎంహెచ్ బాలుర,బాలికల హాస్టల్స్ ఏర్పాటు చేసింది.కాబట్టి ప్రభుత్వం కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఆర్థికంగా మీ తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా హాస్టల్ ఉచిత వసతి భోజన సదుపాయాలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంతోష్, బాబూలాల్, రాజు, కుమారస్వామి,గిరి,స్నేహ, సదాశివుడు,సరితా,రాజేష్, భాస్కర్ రాజు పాల్గొన్నారు.

# చెల్పూర్‌లో రెవెన్యూ సదస్సు: 387 భూ భారతి (అర్ ఓ అర్) దరఖాస్తులు స్వీకరణ



**హుజురాబాద్,జూన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):**హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, భూ భారతి (రికార్డ్స్ ఆఫ్ రైట్స్ - అర్ ఓ అర్)పథకానికి సంబంధించి గ్రామస్థుల నుండి మొత్తం 387 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.ఈ సదస్సులో హుజురాబాద్ తహశీల్దార్ కనకయ్య పాల్గొన్నారు. ఆయన రైతులు, గ్రామ ప్రజల సమస్యలను మరియు భూముల రికార్డులకు సంబంధించిన అభ్యంతరాలను నేరుగా విన్నారు. రికార్డుల పరిశీలన, సమస్యల పరిష్కార చర్యలు వేగవంతంగా కొనసాగుతా యని తహశీల్దార్ హామీ ఇచ్చారు.ప్రజలకు మరింత సులభంగా రెవెన్యూ సేవలను అందించేందుకు ఇలాంటి సదస్సులను గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కనకయ్య ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో ఇన్స్పెక్టర్ శేఖర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**● కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శి అనంత కిషన్ తోపాజి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రిని టీజీఐఐసీ చైర్ పర్సన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, హైదరాబాద్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా మంత్రిగా, జిల్లా ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వివేక్ వెంకటస్వామికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా చోటు దక్కించుకున్న తొపాజి అనంత కిషన్ ను మంత్రి వివేక్ వెంకటస్వామి సన్మానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలు అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు.

# బడిబాటలో విస్తృతంగా పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...

● ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్నందుకు మీరు గర్వపడాలి ● ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వాతావరణం,మంచి బోధన ఉంటుంది

● చర్లభూత్కూర్,దుబ్బపల్లి,చామనపల్లి, నగునూర్ బడిబాటలో పాల్గొన్న సుడా చైర్మన్

● అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు బ్యాగులు,నోట్ బుక్స్ అందజేత ● పాఠశాలల్లో పలు సౌకర్యాల కోసం ప్రధానోపాధ్యాయులు ఇచ్చిన విజ్ఞాపనలను స్వీకరించి పరిష్కారానికి హామీ...








**కరీంనగర్ రూరల్,జూన్17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం చర్ల భూత్కూర్,దుబ్బపల్లి,చామన్ పల్లి, నగునూర్ గ్రామాల బడిబాట కార్యక్రమాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలోని కొత్తగా చేరిన విద్యార్థులు దాదాపు వంద మందికి స్వయంగా స్కూల్ బ్యాగులు అందజేశారు. పాఠశాలల్లోని అందరు విద్యార్థులు దాదాపు అయిదు వందల మందికి నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి వాతావరణం గాని భోదన గాని వేరే దగ్గర ఉండదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు గర్వంగా చెప్పుకోవాలని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ దేశ అభివృద్ధిలో పాలుపంచుకున్న వారు దాదాపు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించినవారేనని నరేందర్ రెడ్డి గుర్తుచేశారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాలను పొందుతూ రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించాలని నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. చర్లభుత్కూర్, దుబ్బపల్లి,చామన్ పల్లి, నగునూర్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగానే ఉందని స్థానిక నాయకుల సహకారంతో పాటు ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయుల సహకారం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం కోసం ఇతర సౌకర్యాలకోసం ప్రధానోపాధ్యాయులు సుడా చైర్మన్ కు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించడానికి కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. చర్లభూత్కూర్ పాఠశాలలో ఈజీయస్ నిధులతో నూతన ప్రహరీ గోడ మరియు గేటు నిర్మాణ పనులకు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవో రవీందర్,ఎంపిడివో సంజీవ రావు,కంరెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి, పెంచలా లక్ష్మన్ రావు,నరేష్ రెడ్డి,నారాయణ గౌడ్, స్వామి గౌడ్, ప్రశాంత్ రెడ్డి, అల్వాలా శ్రీకాంత్,అల్వాలా ప్రశాంత్,జగ్గని కనకయ్య, బుర్ర గంగయ్య, దీకొండ గంగయ్య,రాజు, తాండ్ర లక్ష్మన్, శేఖర్,రాజేష్ కన్నా, అధ్యాపకులు బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పోయిన ఫోనును బాధితునికి అప్పజెప్పిన జైపూర్ ఎస్ఐ

**జైపూర్ జూన్17(పీసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోనిబానోతు సురేష్ టీజీబీ బ్యాంక్ ఉద్యోగి ఇందారం తన ఫోన్ ను జూన్ 5 పోయినది అని 13 వ తేదీన పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇవ్వగా జైపూర్ పోలీస్ వారు సి ఈ ఐ ర్ పోర్టల్ నందు కంప్లైంట్ నమోదు చేసుకుని ట్రేస్ చేసి జూన్ 17 వ తేదీన బాధితుని ఫోన్ ను పోలీస్ స్టేషన్ లో జైపూర్ ఎస్ ఐ రామలక్ష్మి బాధితునికి ఫోను అప్పజెప్పడం జరిగినది.

## మృతురాలికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి :జూన్17(పీసీడబ్ల్యూ న్యూస్):** పెబ్బేరుమండలం రంగాపురం గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య వారి తల్లి కీ" శే.కావలి నాగమ్మ అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్నికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు మండల అధ్యక్షుడు వనం రాములు పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పెద్దింటి వెంకటేష్,రాజశేఖర్ మాజీ సర్పంచ్ గట్టు యాదవ్, దేవేందర్ రెడ్డి, మూర్తి గొల్ల రాముడు, ఎస్ కృష్ణ, ఎస్.చంద్రాయుడు, అనిల్ వసంతరావు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఊరట: ఎంపీ నిధులతో బోరు మంజూరు





**హుజురాబాద్, జూన్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి నెలకొన్న తీవ్రమైన నీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. స్థానిక బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి చొరవతో, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ ఎంపీ నిధుల నుండి ఆసుపత్రికి బోరు మంజూరైంది. తాజాగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన గంగాడి కృష్ణారెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి నీటి సమస్య తీవ్రతను తెలుసుకున్నారు. తక్షణమే స్పందించిన ఆయన, ఈ విషయాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. బండి సంజయ్ కృషితో, ఎంపీ నిధుల నుండి బోరు మంజూ రు కావడంతో ఆసుపత్రి సిబ్బంది, రోగులు హర్షం వ్యక్తం చేశారు. ఇది నీటి కొరత సమస్యకు గణనీయ మైన ఊరటనిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి, బండి సంజయ్ చొరవను ఆసుపత్రి వర్గాలు, స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ నల్లా నారాయణరెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, బీజేపీ సీనియర్ నాయకులు గంగిశెట్టి రాజు, యంశాని శశిధర్, నల్ల సుమన్, అంకతి వాసు, బోరగాల సారయ్య, పైళ్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ వ్యతిరేక చట్టాలు, చర్యలను ఆపివేయండి

● అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి ఆవుల వెంకటేశ్వర్లు




**ఖమ్మం ప్రతినిది, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన తీస్తున్న రైతాంగ వ్యతిరేక చట్టాలు, చర్యలను రాష్ట్రంలో అమలు చేయకుండా రైతాంగ ప్రయోజనాలు కాపాడాలని 'అఖిలభారత ఐక్య రైతు సంఘం' రాష్ట్ర కోశాధికారి ఆవుల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఐక్య రైతు సంఘం జిల్లా ప్రతినిధి బృందం కలెక్టరేట్లో డిఆర్ఓ పద్మశ్రీని కలిసి రైతు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన మార్కెటింగ్ చట్టం రైతు వ్యతిరేకమైనదన్నారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఘటించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లాలో పత్తి కొనుగోలుపై ప్రయోగాత్మకంగా ప్రవేశ పెడుతున్న ధరావ్యత్యాశ చెల్లింపు పథకం టిడిపిఎస్ ను అమలు చేయవద్దన్నారు. ఇది అమలు చేస్తే పత్తి రైతులకు శాపంగా మారుతుందని, దీనివలన ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు సీసీఐ కొనుగోలు చేయకుండా అడ్డుకోవడమేనన్నారు. ఈ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ పద్ధతి గతంలో ప్రభుత్వాలు సోయాబీన్, పెసర, మినుము, కంది, మొక్కజొన్న, నువ్వులు, వేరుశనగ పంటలపై 2016-2017 సీజన్లో అమలుచేయడం వలన దళారులే బాగుపడ్డార న్నారు. రైతులకు ఏ విధమైన ప్రయోజనం దక్కలేదన్నారు. విఫలమైన ఈ ప్రయోగాన్ని మరల పత్తి రైతులపై ప్రయోగించటం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించినారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు జరక్కుండా చూడాలని, సీసీఐ ద్వారానే కనీస మద్దతు ధరకు రైతాంగ పత్తిని కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, కోలేటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు బీరెల్లి లాజర్ సహాయ కార్యదర్శి ఒగ్గు నాగిరెడ్డి, కోశాధికారి లోతు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన మంత్రి వివేక్ కుటుంబ సభ్యులు



**చెన్నూర్ జూన్17(పీసీడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కార్మిక, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి కుటుంబ సమేతంగా కలిశారు. వివేక్ శాలువాతో సీఎంను సన్మానించి తనను మంత్రివర్గంలోకి తీసుకోవడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ దంపతులను కూడా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలి

● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**హనుమకొండ, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** 3 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ తల్లిదండ్రులు దగ్గరలోని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ హనంకొండ జిల్లా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి అధ్యక్షతన 49వ డివిజన్ జులైవాడ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట -అంగన్వాడి బాట ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అంగన్వాడి సెంటర్ కి పిల్లల్ని పంపించినట్లయితే వారిలో శారీరక పెరుగుదలతో పాటు మానసిక, సామాజిక, మేధో అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్స్ అందరూ చిత్తశుద్ధితో న్యూ కరికులమ్ ప్రకారం ఫాలో అవుతూ పిల్లలని అంగన్వాడీ కేంద్రం పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి మాట్లాడుతూ ఉదయం 9 గంటలకే అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బెల్ మోగించి ప్రీస్కూల్ కార్యక్రమాలని న్యూ టైం టేబుల్, సిలబస్ ద్వారా నిర్వహిస్తూ ప్రీస్కూల్ నమోదు, హాజరు ను పెంచి, పిల్లలని సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ సెంటర్లోనే ఉంచవలసిందిగా కోరారు. ఆరోగ్యలక్ష్మి ద్వారా అందించే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలోనే తినేలాగా సూచించారు. స్థానిక 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కూడా అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని, ఒక గర్భిణీ గా ఉన్నప్పటి నుంచి అంగన్వాడి సెంటర్స్ లో నమోదు చేసుకొని, అంగన్వాడి సర్వీసెస్ అన్ని అందుకుంటూ పుట్టిన బిడ్డకి ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు కూడా అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ టీచర్ల చే న ం ర క్షిం చ బ డు తుం ద ని తెలియజేశారు. అదేవిధంగా వారి కూతురైన ఆధ్యా పటేల్ మూడు సంవత్సరాలు పాపని కూడా అంగన్వాడి కేంద్రంలో జాయిన్ చేయడం జరిగింది. 30 మంది మూడు సంవత్సరాల నిండిన పిల్లలకి జిల్లా కలెక్టర్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హనుమకొండ సిడిపిఓ ఎం విశ్వజ, సూపర్వైజర్స్ వి రాజలక్ష్మి , ఎం జ్యోతి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ డి. ప్రీతి, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ డి కళ్యాణి అండ్ స్టాప్, సఖి అడ్మిన్ హైమావతి అండ్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు ఎం ప్రసన్న, రమాతార , అంగన్వాడి హెల్పర్లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, అంగన్వాడి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు



**జగిత్యాల:జూన్17(పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రమైనా జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో నిర్వహించనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహాసభకు హాజరుకావాలని మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకు లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందచేశారు. టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా తాజా మాజీ అధ్యక్షులు జైపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావర సంజీవరాజ్, సమన్వయ కమిటీ సభ్యులు ఆర్. శ్రీనివా స్, రాగం రమేశ్, మేనేని రవీందర్ రావు,యం శ్రీనివాసరావులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే
# మొదటి స్థానంలో నిలవాలి

**• ప్రత్యేక దృష్టి సారించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి**

**హనుమకొండ, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్ షిప్ కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్లు అని, నియోజక వర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషిచేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అధికారులకు సూచించారు. జనగామ కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్ (స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ) లతో కలిసి సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 274 ఇండ్ల ప్రగతిని సమీక్షించారు. అలాగే రెండవ విడతగా ఐదు మండలాలలో



2212 ఇండ్లకు మంజూరు పత్రాలు అందజేయగా 1029 ఇండ్లకు మార్కింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇండ్ల నిర్మాణాలలో అధికారులు లబ్దిదారుని కి అండగా ఉంటూ వెన్నంటి ప్రోత్సహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిలో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయిస్తామని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ నిర్మాణాలలో వచ్చే సమస్యలను వెనువెంటనే పరిష్కరించేందుకు చర్యలు తులుసుకోవాలని అన్నారు. లబ్దిదారులతో నేరుగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు తెలియజేస్తూ సాధ్యమైనంత వరకు ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇది రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రతి రోజు ఉదయం , సాయంత్రం గ్రామాలలోని గ్రామ పంచాయతీ లో సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రగతి సాధించని ఇండ్ల పురోగతి పై దృష్టి పెట్టి, కొంత సమయం ఇస్తూ, అవసరమైతే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని ఇల్లు త్వరితగతిన నిర్మించుకునే విధంగా లబ్దిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసే లబ్ధిదారులకు జాప్యం లేకుండా వెంట వెంటనే బిల్లులు చెల్లించాలని సూచించారు. ఆర్థికంగా వెనకబడిన వారిని గుర్తించి వారికీ మహిళా సంఘాలు, బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇప్పించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ నెల 25న మళ్ళీ మీటింగ్ ఉంటుందని అప్పటిలోగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డిఎస్. వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, హనుమంత నాయక్, హౌసింగ్ పిడి మాత్రు నాయక్, డిఈ చంద్ర శేఖర్, హౌసింగ్ ఏఈలు ఎంపిడివోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 11 కోట్ల రూపాయలతో నూతన విద్యుత్ స్తంభాలు

**• త్వరలో రెండు నూతన సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన • ప్రారంభోత్సవానికి సిద్ధంగా చక్రపురి కాలనీ, రామచంద్రపురం, బీరంగూడ గోశాల సబ్ స్టేషన్లు • వర్షాకాలంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా • విద్యుత్ శాఖ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ అందించడంలో భాగంగా నూతన సబ్ స్టేషన్ లతోపాటు. 11 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ పరిధిలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం తో మొదలు డివిజన్ వరకు విద్యుత్ శాఖ అధికారులతో



క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి విద్యుత్ స్తంభాల పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలతో పాటు తుప్పు పట్టిన స్తంభాలా స్థానంలో నూతన స్తంభాలు, వదులుగా ఉన్న వైర్ల స్థానంలో నూతన వైర్లు ఏర్పాటు చేసేందుకు పటాన్చెరు డివిజన్ పరిధిలో రెండు కోట్లు, ఇస్నాపూర్, కొల్లూరు సబ్ డివిజన్ పరిధిలో తొమ్మిది కోట్ల రూపాయలతో అంచనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. గత వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించి ప్రజల మన్ననలు పొందడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలోనూ ఇదేవిధంగా పనిచేయాలని సూచించారు. త్వరలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీ, బీరంగూడ గోశాల, రామచంద్రపురం మండల పరిషత్ ఆవరణలో 15 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కెవి సబ్స్టేషన్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీ, పోచారం గ్రామ పరిధిలో నూతన సబ్స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండడంతో పాటు.. ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పటాన్చెరు డిఈ భాస్కర్, ఏడీఈలు తులసి రామ్, సంజీవ్, దుర్గాప్రసాద్, నాగరాజు, మాధవరావు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం





**• భూపాలపల్లికి రైల్వే స్టేషన్, నవోదయ పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తా • నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తా..**

**హనుమకొండ, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా పాలన కొనసాగిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భూపాలపల్లి మండలం మంజూర్ నగర్, చిట్యాల మండలం నవాబుపేట , ఘనపురం మండలం ధర్మారావుపేటలో నూతనంగా నిర్మించనున్న మూడు విద్యుత్ సబ్ స్టేషన్లుకు శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చడమే అందుకు నిదర్శనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, పేద బడుగుబలహీన వర్గాల ప్రజలకు ప్రతీ



ఒక్కరికి సమ ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ, పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని వెల్లడించారు. గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆరఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. భూపాలపల్లి లో రైల్వే స్టేషన్ ఏర్పాటుకు అలాగే జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భూపాలపల్లి జిల్లా అభివృద్ధికి మంత్రులు బట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే సూచనల మేరకు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయిస్తానని తెలిపారు. రానున్న రోజులలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ని అవమానించే బీజేపీ నుండి దేశానికి విముక్తి కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలను, మహిళలను, చిన్నపిల్లలను అణచివేయాలని మోడీ, అమిత్ షా చూస్తున్నారని ఆరోపించారు. ఆపరేషన్ సిందూర్ ఎందుకు మెదలు పెట్టారో, ఎందుకు ఆపేసారో తెలియదని, అమెరికా ప్రెసిడెంట్ చెబితే యుద్ధం ఆపే దుస్థితిలో ఉన్నామని అన్నారు. మన దేశాన్ని మనమే కాపాడుకోవాలని అందుకు రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే ఏకైక మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, టిస్ ఎన్పిడిసిల్ సీఎండి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య స్కూల్ బస్ సీజ్: ఎంవిఐ

**గోదావరిఖని:జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రముఖ విద్యాసంస్థలు... విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించాల్సిన విద్యా సంస్థలు వారి ప్రాణాలనే ఫణంగా పెట్టి కాసులను దండుకుంటున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదిలా వుండగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గౌతమి నగర్ ఆర్ఎఫ్సిఎల్ లోని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల మరోసారి వివాదంలో చిక్కుకుంది. నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులో విద్యార్థులను అధిక సంఖ్యలో తరలిస్తున్నాని మంగళవారం గోదావరిఖని ఆర్టీఏ అధికారులు బస్సును నిలిపివేసి సీజ్ చేశారు. బస్సులో సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించడం, డ్రైవర్ కు సరైన అనుభవం లేకపోవడం, బస్సు పత్రాల్లో చెల్లింపులు గడువు మించిపోయి నట్లుఅధికారులు గుర్తించారు. అనంతరం బస్సును సీజ్ చేశారు.

## భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్‌గా మాచర్ల ప్రకాష్ నియామకం



**జోగులాంబ, 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు హైదరాబాదు,లో భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్,ని మాచర్ల ప్రకాష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాచర్ల ప్రకాష్,ని భీమ్ ఆర్మీ,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జిగా నియామక పత్రం అందజేసి నియమించారు. భీమ్ ఆర్మీని,విస్తృత పరిచి,బలోపేతానికి కృషి చేయాలని,మాచర్ల ప్రకాష్,ని కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం బహుజన వాదం కోసం పనిచేయాలని తెలియజేశారు. భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్, నాయకత్వాన్ని బలపరచాలని తెలిపారు.

## క్రీడాకారులను ప్రోత్సాహపరచాలి

**- గెలుపొందిన టీంకు రెండవ బహుమతిని అందజేస డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**




**వనపర్తి:జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**వనపర్తి పట్టణ కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మూడు రోజులుగా వనపర్తి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. మంగళవారం జరిగిన ఫైనల్ లో వనపర్తి లేవన్ టీం మొదటి విజేతగా రెండో విజేతగా జడ్చర్ల టీం గెలుపొందిన జట్లను ఉత్సాహ పరిచేందుకు రెండో బహుమతి స్పాన్సర్ వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి 20,000/- రూపాయలు నగదును, బహుమతిని స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లేల ప్రవీణ్ రెడ్డి, వనపర్తి జిల్లా ఎఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# సహాయ పరికరాల దరఖాస్తు గడువు జూన్ 30 వరకు పొడగించాలి

**• నాణ్యత కలిగిన పరికరాలను పంపిణీ చేయాలి • NPRD రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య • డైరెక్టర్ కార్యాలయం ముందు ధర్నా.. వినతిపత్రం అందచేత • దరఖాస్తు గడువు పెంచుతాం: డైరెక్టర్ హామీ**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** వికలాంగులు సహాయ పరికరాల పొందెందుకు దరఖాస్తు గడువు జూన్ 30 వరకు పొడగించాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, డైరెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ధర్నాను ఉద్దేశించి NPRD రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు సహాయ పరికరాలు పంపిణి చేయడానికి 35 కోట్లు నిధులు విడుదల చేసిందని అన్నారు. పరికరాలు పొందెందుకు దరఖాస్తు గడువు 11 రోజులు మాత్రమే ఎలా పెడుతారని ప్రశ్నించారు.11 రోజుల గడువు పెట్టడం అంటే వికలాంగుల కు పరికరాలు అందకుండా చేయడమే అవుతుందని అన్నారు.కులం, ఆదాయం సర్టిఫికెట్స్ జత చేయాలనే నిబంధన వలన వికలాంగుల కు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు.తహసీల్దార్ నుండి సర్టిఫికెట్ పొందాలంటే కనీసం 15 రోజుల సమయం పడుతుందనే విషయం అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు.షరతులు పెట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.నిరుద్యోగుల నుండి సెల్ఫ్ డిక్లరేషన్ మాత్రమే తీసుకోవాలని, అన్ ఎంప్లాయి సర్టిఫికెట్ నిబంధన తీసివేయాలని డిమాండ్ చేశారు.సకలాంగులకు అమలు అవుతున్న పథకాలకు లేని నిబంధనలు వికలాంగుకు అమలావుతున్న పథకాలకు ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వంలో వికలాంగులకు అవస్థలు ఎందుకని ప్రశ్నించారు.టెండర్లో పేర్కొన్న వాటికి పరికరాలు ఇవ్వకుండా అధికారులు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు. టెండర్లలో పారదర్శకత ఎందుకు పాటించడం లేదని అన్నారు.నాణ్యత కలిగిన పరికరాలను పంపిణి చేయాలని




డిమాండ్ చేశారు. గతంలో పంపిణి చేసిన మోటారైస్డ్ వెహికిల్స్, వీల్ చైర్స్ కు సర్వీస్ సౌకర్యం లేకపోవడం వలన నిరూపయోగంగా మారుతున్నాయని అన్నారు.ఆన్ లైన్ లో దరఖాస్తు చేయడం వలన వికలాంగులు మీ సేవా కార్యాలయల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.చదువుతో సంబంధం లేకుండా 40 శాతం వైకాల్యం ఉన్న వాళ్లందరికీ మోటారైస్డ్ వాహనాలు మంజూరు చేస్తామని చెప్పిన అధికారులు దరఖాస్తు చేయడానికి మీ సేవా కేంద్రాలకు వెళ్ళితే అఫిడవిట్ తీసుకుని దరఖాస్తుకు జత చేయాలని నిబంధన పెట్టడం అంటే దరఖాస్తు దారులను మోసం చేయడమే అవుతుందని అన్నారు.35 కోట్ల రూపాయలతో పరికరాలు ఇవ్వాలని నిర్ణయం చేసిన అధికారులు దరఖాస్తు చేసుకోవడానికి షరతులు పెట్టి లబ్ధిదారులకు పరికరాలు అందకుండా చేయడమే అవుతుందని పేర్కొన్నారు.జూన్ 30 వరకు గడువు పొడగించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు గడువు పొడగించకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.**సహాయ పరికరాల దరఖాస్తు గడువు పొడగిస్తాం: డైరెక్టర్ బి శైలజ హామీ**వికలాంగుకు పంపిణి చేస్తున్న సహాయ పరికరాల దరఖాస్తు గడువు పొడగిస్తామని వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి శైలజ హామీ ఇచ్చారు. నిరుద్యోగ వికలాంగులు దరఖాస్తుకు అన్ ఎంప్లాయి సర్టిఫికెట్ అవసరం లేదని, అఫిడవిట్ మాత్రమే జత చేయాలని అన్నారు. దరఖాస్తు గడువు పొడగింపుతో పాటు ఎడిట్ ఆప్షన్ కూడా ఇస్తామని, అప్పుడు అవసరమైన సవరణలు చేసుకోవచ్చని అన్నారు.రాష్ట్ర సహాయ కార్యదర్శి జెర్కొని రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శశికల, కె చంద్రమోహన్, ఏ భుజంగా రెడ్డి, జె మల్లేష్, యాదయ్య, నాయ కులు శివ, ఉషా, రమేష్,లావణ్య, లక్ష్మి, జ్యోతిలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్ల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

**• అసైన్డ్ భూమి సాగు చేసుకుంటున్నా దళిత గిరిజన రైతులు స్కూల్ కోసం భూమి ఇవ్వడానికి ముందుకు రావడం చాలా సంతోషకరం**

**హనుమకొండ, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గానికి ప్రతిష్టాత్మక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడంతో వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని గువ్వల బోడు కి చెందిన ప్రభుత్వ భూములను మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలతో కలిసి ఇంటిగ్రేటెడ్ స్కూల్, మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు, సబ్ డివిజన్ కోసం అనువైన స్థలాన్ని పరిశీలన చేశారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్, మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు, సబ్ డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలకు స్థల పరిశీలనకు ఎమ్మెల్యే నాగరాజు రావడం పట్ల గ్రామస్తులు, ముఖ్యంగా తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా ఎంతోమంది ఎమ్మెల్యేలు ఈ నియోజకవర్గానికి పరిపాలన చేసిన కూడా వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఏ రోజు పట్టించుకున్న పాపాన పోలేదని, నియోజకవర్గంలో అనువైన స్థలం లేదని దాటవేసి ప్రభుత్వ విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించుకొని పోయారు. దీంతో నియోజకవర్గ అభివృద్ధి కుంటపడిపోయిందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. నేను నాయకుడిని కాదు సేవకుని అని మరొకసారి నిరూపించుకోవడానికి సమయం ఆసన్నమైందని వర్ధన్నపేట పట్టణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కల ఈ యొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్, ద్వారా నిజం కానుండటంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా





గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే నాగరాజుకు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా విద్యా రంగానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు.మా పిల్లల భవిష్యత్తుకు ఇది ఒక గొప్ప బహుమతి. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇక్కడే వస్తుందని తెలిసి చాలా సంతోషంగా ఉన్నట్లు పట్టణ ప్రజలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజుకి పట్టణ, మండల పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకోవడం కోసం వర్ధన్నపేట పట్టణ



ప్రాంతంలో యంగ్ ఇండియా స్కూల్ మరియు మున్సిఫ్ కోర్టు, సబ్ డివిజన్, సబ్ జైలు పలు ప్రభుత్వ కార్యాలయాలు తీసుకురావడం కోసం కృషి చేస్తున్నానన్నారు. స్థానిక దళిత, గిరిజన రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు రావడం చాలా సంతోషకరం వారందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు అని ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. గువ్వల బోడు ప్రాంతం పాఠశాల నిర్మాణానికి అత్యంత అనుకూలంగా ఉందని, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు చేరుకోవచ్చని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమై, పాఠశాల విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని ఆయన హామీ ఇచ్చారు.వర్ధన్నపేట నియోజకవర్గం విద్యాభివృద్ధికి ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఒక మైలురాయిగా నిలవనుందని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. ఆధునిక వసతులతో కూడిన ఈ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశం లభిస్తుందని వారు పేర్కొన్నారు. వర్ధన్నపేట మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ..!

**గోదావరిఖని: జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారంమరుగుదొడ్లు పరిశుభ్రం చేయడం, మురుగు నీటి కాలువల పూడిక తొలగింపు పనులతో పాటు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ప్రజా మరుగుదొడ్డి శుభ్ర పరిచారు. లక్ష్మీ నగర్ లో వ్యాపారులకు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన, 23 వ డివిజన్ లో మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించే కార్యక్రమాన్ని డిప్యూటీ కమీషనర్ వెంకటస్వామి పర్యవేక్షించారు. అనంతరం చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ నిషేధం, వీధి కుక్కల కాటు బారినపడకుండా కాపాడుకోవడంపై అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యక్రమం విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలలో సానిటరీ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్ పి లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సదస్సులో పాల్గొన్న చేసిన తాహాసిల్దార్ పున్నం చందర్



**• ముఖ్య అతిథులుగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్**

**మహబూబాబాద్, జూన్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సీరోల్ మండల రైతు సదస్సులో భాగంగా పర్యటనను వివిధ గ్రామాల్లో ముగించుకొని కాంపల్లి రైతు వేదికలో మంగళవారం రైతు సదస్సును మండల తాసిల్దార్ పున్నం చందర్ నిర్వహించడం ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ పాల్గొని కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు తాహాసిల్దార్ మరియు వ్యవసాయం మార్కెట్ చైర్మన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇస్లావత్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ... గౌరవ డోర్నకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వం మరియు డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పేద వారికి లబ్ధి చేకోరుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని నిన్న జరిగిన రైతుతో సీఎం ముఖాముఖి విజయవంతంగా నిర్వహించారని. అనంతరం రైతు భరోసా నిధులను విడుదల చేయడం జరిగిందని, నేడు మూడు ఎకరాల లోపు రైతులకు సుమారు 3900 కోట్లు నగదును విడుదల చేశారని, దీని ద్వారా సుమారు 80,62000 మంది రైతులకు లబ్ధి చేకూరిందని అన్నారు.గత ప్రభుత్వం కంటే ప్రజా ప్రభుత్వం పార్టీలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంద్ర సత్యం, పార్టీ నాయకులు తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ యోగ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని యోగ అభ్యాస కార్యక్రమం



**పెద్దపల్లి ,జూన్ 17 (పిసిడబ్ల్యూన్యూస్):** ఈ రోజు సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం ఆవరణలో అంతర్జాతీయ యోగ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని యోగ అభ్యాస కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆయుర్వేద విభాగం ద్వారా నిర్వహించడం జరిగింది అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శారీరక శ్రమ లేకపోవడం వలన అసంక్రామిక వ్యాధులు అయిన రక్తపోటు, మధుమేహం మరియు ఒబేసిటీ లాంటి వ్యాధులు వస్తున్నాయి అని అన్నారు. కావున జీవన శైలిని మార్చుకొని, ప్రతిదినం కొంత సమయాన్ని వెచ్చించి యోగ చేయాలని అని అన్నారు. యోగ వలన శరీర అవయవాలు స్ట్రెచ్ కావడం జరిగి, శారీరక శ్రమ కలుగుతుంది మరియు మానసిక ఒత్తిడి తగ్గుతుంది అని అన్నారు. అందుకే రోజు యోగను దిన చర్య లో భాగం చేసుకోవాలి అని అన్నారు. తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం వృద్ధి చెందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణీశ్రీ, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ మరియు జిల్లా ఆయుష్ ఇన్చార్జి డాక్టర్ అరుణ, డి.పి. ఎం. ఓ. విద్యా సాగర్, ఆయుష్ వైద్యులు, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఇతర కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



# నన్ను ద్వేషించే వారికి కూడా కృతజ్ఞతలు : అనుపమ



ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న విమర్శలు, ట్రోల్స్ గురించి తాజాగా మనసు విప్పారు. తనను ద్వేషించిన వారికి సైతం కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. మలయాళంలో తాను నటిస్తున్న 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జేవీఎస్కే) చిత్ర ప్రచారంలో భాగంగా ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ థ్రిల్లర్ చిత్రంలో సురేశ్ గోపి కీలకపాత్ర పోషిస్తున్నారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంతో మలయాళ ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటానని అనుపమ ధీమా వ్యక్తం చేశారు.తెలుగులో 'ప్రేమమ్', 'అ ఆ', 'శతమానం భవతి' వంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైనప్పటికీ, కెరీర్ తొలినాళ్లలో తనకు నటన రాదంటూ పలువురు తీవ్రంగా ట్రోల్ చేశారని అనుపమ గుర్తుచేసుకున్నారు. ఆ మాటలు మొదట్లో బాధపెట్టినా, అవే తనలో పట్టుదల పెంచాయని, నటిగా తనను తాను నిరూపించుకోవాలనే కసిని రగిలించాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో కెరీర్‌పరంగా, వ్యక్తిగతంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నట్లు తెలిపారు.అయితే, ఈ విమర్శలే తనను తాను మెరుగుపరుచుకోవడానికి, మంచి కథలను ఎంచుకోవడంలో మరింత జాగ్రత్త వహించడానికి దోహదపడ్డాయని అనుపమ వివరించారు. విమర్శల ఫలితంగా తన ఆలోచనా దృక్పథంలో మార్పు వచ్చిందని, ప్రేక్షకులను మెప్పించే బలమైన కథలను మాత్రమే ఎంచుకోవాలని నిశ్చయించుకున్నానని చెప్పారు. ఈ క్రమంలోనే దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తనపై నమ్మకముంచి 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జేవీఎస్కే) వంటి అద్భుతమైన చిత్రంలో అవకాశం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, తనకు మద్దతుగా నిలిచినవారితో పాటు, తనను ద్వేషించిన వారికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, వారి విమర్శలే తనను మరింత దృఢంగా తీర్చిదిద్దాయని అనుపమ వ్యాఖ్యానించారు.





# కర్ణాటకలో థగ్ లైఫ్ విడుదల చేయాల్సిందే..: సుప్రీంకోర్టు

కమల్ హాసన్ నటించిన 'థగ్ లైఫ్' సినిమా కర్ణాటకలో విడుదలకు లైన్ క్లియర్ అయింది. సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఉన్నందున, వివాదాలతో సంబంధం లేకుండా కర్ణాటకలో విడుదల చేయాల్సిందేనని సుప్రీంకోర్టు ఈ రోజు స్పష్టం చేసింది. ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం, 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.కమల్ హాసన్ గతంలో కన్నడ భాషపై చేసిన కొన్ని వ్యాఖ్యలు ("కన్నడ తమిళం నుండే పుట్టింది") వివాదాస్పదం కావడంతో, 'థగ్ లైఫ్' సినిమాను కర్ణాటకలో విడుదల చేయనీయకుండా కన్నడ సంఘాలు అడ్డుకున్నాయి. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా సినిమాను నిషేధించాలని హెచ్చరించింది. జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు కర్ణాటకలో ప్రదర్శనకు నోచుకోలేదు.ఈ నేపథ్యంలో, సినిమా విడుదలకు భద్రత కల్పించడంలో విఫలమైనందుకు కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. "సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అనుమతి పొందిన సినిమాను విడుదల చేయాల్సిందే. చట్టబద్ధమైన పాలన ఇదే చెబుతోంది," అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని కర్ణాటక హైకోర్టు సూచించడాన్ని కూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. "జూన్ 3న హైకోర్టు కమల్ హాసన్‌ను క్షమాపణ చెప్పమని కోరడం సరికాదు," అని పేర్కొంది.తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, కన్నడ భాష పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని కమల్ హాసన్ చెబుతున్నప్పటికీ, క్షమాపణ చెప్పేందుకు నిరాకరించారు. ఈ కేసును కర్ణాటక హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు తనకు బదిలీ చేసుకుంది. "రాష్ట్రాన్ని అల్లరి మూకలు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారి నియంత్రణలోకి వెళ్లనివ్వలేం" అని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ గత విచారణలో వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# పూరి - విజయ్ సేతుపతి -సంయుక్త



యంగ్ హీరోయిన్ సంయుక్త మీనన్ వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. 'పాప్‌కార్న్' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ కేరళ కుట్టి, తెలుగులో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'భీమ్లా నాయక్' చిత్రంతో అడుగుపెట్టింది. ఆ తర్వాత 'బింబిసార', 'సార్', 'విరూపాక్ష' వంటి విజయవంతమైన చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న సంయుక్త, ప్రస్తుతం తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో బిజీగా ఉంది. ఇప్పటికే తెలుగులో 'అఖండ-2', 'స్వయంభు' వంటి ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్న ఈ భామ, తాజాగా మరో క్రేజీ ఆఫర్‌ను అందుకుంది.ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కలయికలో రాబోతున్న ఓ భారీ చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ బృందం అధికారికంగా వెల్లడించింది. దర్శకుడు పూరీ జగన్నాథ్ స్వయంగా సంయుక్తకు స్వాగతం పలుకుతూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ ఫొటోను పంచుకున్నారు. "ఆమె అడుగులో దయ, కళ్ళలో ఫైర్ ఉంది" అనే ఆసక్తికరమైన వ్యాఖ్యను ఆ పోస్ట్‌కు జోడించి, సినిమాపై అంచనాలను మరింత పెంచారు.పూరీ జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న మొదటి సినిమా కావడంతో ప్రేక్షకులు, సినీ వర్గాల్లో దీనిపై భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ పతాకంపై పూరీ జగన్నాథ్, ఒకప్పటి హీరోయిన్ చార్మీ కౌర్ కలిసి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో సీనియర్ నటి టబు, విలక్షణ నటి రాధికా ఆప్టే కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం. కాగా, ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ, దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మళ్లీ వస్తున్న 'హనుమాన్ జంక్షన్'



2001లో విడుదలైన హనుమాన్ జంక్షన్ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించింది. యాక్షన్, అద్భుతమైన హాస్యం మేళవించిన ఈ సినిమాలో అర్జున్, జగపతి బాబు, వేణు ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రముఖ దర్శకుడు మోహన్ రాజా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆయన తరువాత తమిళ జయం, తనీ ఒరువన్, గాడ్‌ఫాదర్ వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. లయ, స్నేహ, విజయలక్ష్మి కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో బ్రహ్మానందం, కోవై సరళ, అలీ, ఎల్.బి. శ్రీరామ్, ఎం.ఎస్. నారాయణ,వేణు మాధవ్ వంటి ప్రముఖులు హాస్య పాత్రలతో ప్రేక్షకులను అలరించారు. ఎడిటర్ మోహన్ స్థాపించిన ఎం.ఎల్. మూవీ ఆర్ట్ బ్యానర్‌పై ఎం.వి. లక్ష్మి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లే, ఆకట్టుకునే సంభాషణలు, కామెడీ, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు కల్ట్ స్టేటస్‌ను తీసుకువచ్చాయి. ఇప్పుడు ఈ ఎవర్ గ్రీన్ ఎంటర్‌టైనర్ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లో అలరించబోతోంది. హనుమాన్ జంక్షన్ ను జూన్ 28న మళ్లీ థియేటర్లలో విడుదల చేయనున్నట్టు చిత్రబృందం ప్రకటించింది.

# పాత పరిచయాలతో మళ్లీ ప్రయత్నాలా?

పూజాహెగ్డే కోలీవుడ్ లో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. 'రెట్రో' సినిమాతో అమ్మడు మళ్లీ రీలాంచ్ అయింది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. సక్సెస్ తో కంబ్యాక్ అవ్వాలనుకున్న పూజకు అలా షాక్ తగిలింది. ప్రస్తుతం అక్కడే విజయ్ హీరోగా నటిస్తున్న %-%జననాయగన్%-% లో నటిస్తోంది.తాజాగా ఈ సినిమాలో అమ్మడి పోర్షన్ పూర్తయింది. ప్రస్తుతం %-%కాంచన 4%-% లో నటిస్తుంది. ఇది కూడా పూర్తయితే పూజా అక్కడ ఖాళీ అయిటన్లే. కొత్త సినిమాలేవి చేతిలో లేవు. సూపర్ స్టార్ రజనీ కాంత్ నటిస్తోన్న కూలీలో స్పెషల్ అప్పిరియన్స్ మాత్రమే ఇస్తుంది. ఈ నేపథ్యంలో పూజాహెగ్డే టాలీవుడ్ అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. పాత పరిచయాల్ని మళ్లీ టచ్ లో పెడు తోందిట. పాత మేనేజనర్లకు టచ్ లోకి వెళ్లి యోగక్షేమాలు అడిగి ఇండస్ట్రీ స్థితి గతల గురించి ఆరా తీస్తుందిట. %ూశ్రీంశీ =ముస% - పుష్పరాజ్ గా మహేష్.. నెట్టింట వైరల్ అవుతున్న వీడియో అలాగే కొంత మంది దర్శక, నిర్మాతలకు కూడా టచ్ లో వెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. మరి ఈ పాత పరిచయాలు కొత్త అవకాశాలు తెచ్చి పెడతాయా? లేదా? అన్నది చూడాలి. పూజాహెగ్డే టాలీవుడ్ ను వదిలేసి మూడేళ్ల అవుతుందిఆచార్య తర్వాత మరో తెలుగు సినిమా చేయలేదు. అప్పటికీ కొంత మంది స్టార్స్ తో అవకాశాలు వచ్చినా? వాటిని కాదని బాలీవుడ్ కి వెళ్లింది. కెరీర్ అక్కడే ప్లాన్ చేసుకుని స్థిరపడాలని ప్లాన్ చేసుకుంది. కానీ అమ్మడి ప్లానింగ్ తల్లకిందులైంది. అక్కడ సరైన సక్సెస్ లు పకడపోవడంతో వెంటనే కోలీవుడ్ వైపు టర్న్ తీసుకుంది. లక్కీగా ఆ సయంలో అవ కాశాలు రావడంతో చేతిలో ఈ మాత్రం సినిమాలతోనైనా బిజీగా ఉంది. లేదంటే పూజాహెగ్డే రిటైర్మెంట్ ప్రచారం తెరపైకి వచ్చేది.



# యూనిక్ కాన్సెప్ట్‌తో సినిమా ప్రారంభం



%కలర్ ఫోటో, రైటర్ పద్మభూషణ్, అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ వంటి హిట్లతో హీరో సుహాస్ తనదైన ముద్ర వేశారు. ఆయన కొత్త చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ గోపి అచ్చర దర్శకత్వం వహిస్తున్నారు. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 2గా బి నరేంద్ర రెడ్డి నిర్మించనున్న ఈ చిత్రం ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్. రైటర్ పద్మభూషణ్ తో ప్రశంసలు అందుకున్న షణ్ముక ప్రశాంత్ ఈ చిత్రానికి కథను అందించారు. ఈ చిత్రం పూజా కార్యక్రమంతో గ్రాండ్ గా ప్రారంభమైంది. చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శకుడు నాగ్ అశ్విన్, హీరో సత్యదేవ్ స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు.ముహూర్తం షాట్ కు సత్యదేవ్ కెమెరా స్విచ్చా న్ చేయగా, నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టారు. వంశీ నందిపాటి ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. సుహాస్ ఈ చిత్రంలో హిలేరియస్ క్యారెక్టర్ పోషించనున్నారు. గతంలో ఆయనతో కలిసి నటించిన అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ ఫేం శివాని నగరం ఈ చిత్రంలో హీరోయి న్‌గా నటిస్తున్నారు. నరేష్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ కూడా ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల నుంచి ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది.